హైదరాబాద్ వార్త



దోమలొస్తున్నాయ్..జాగ్రత్త

అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త :ఇటీవల కురుస్తున్న వానలకు బస్తీలు, మురికివాడలు, కాలనీలు ఆధ్వాన్నంగా మారుతున్నాయి. నీటి నిల్వలు పెరుగుతున్నాయి. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇటువంటి వాతావరణంలో బ్యాక్టీరియా, వైరస్ వ్యాధులు ప్రబలే ప్రమాద ముందని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పటికే డెంగీ, మలేరియా కేసులు పెరుగుతున్నాయి. దోమల విజృం భణతో మరిన్ని వ్యాధులు విస్తరించే అవకాశాలు ఉన్నా యని, జాగ్రత్తలు పాటించాలని వైద్యులు పేర్కొంటున్నారు.

జాగ్రత్తలు ఇలా..

దోమలు కుట్టకుండా తెరలు, ఇతర ఏర్పాట్లు చేసుకోవాలి. పగటి పూట కూడా శరీరం పూర్తిగా కవర్ అయ్యేలా దుస్తులు ధరించాలి. చిన్నచిన్న గుంతల్లో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో డిడిటీ లాంటి పౌడర్లను చల్లాలి. పూల తొట్టెలు, ఫ్లవర్ వాజ్‌లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. వంట గదిలో ఆహార వ్యర్థాలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఎప్పటి చెత్తను అప్పుడే పారేయాలి. రోడ్డు మీద అమ్మే తినుబండారాలు తినొద్దు. నీటిలో క్లోరిన్ బిళ్లలు కలిపి శుద్ధి చేయాలి. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన ఆహారం తీసుకోవద్దు. వర్షపు నీటిలో చెప్పులు లేకుండా తిరగొద్దు. తడిసి ఇంటికి వచ్చిన వారు వేడి నీటితో స్నానం చేయాలి. పిల్లలు ఇంటికి రాగానే చేతులు, కాళ్లు, ముఖం శుభ్రంగా కడుక్కోమని చెప్పాలి. 48 గంటలకుమించి జ్వరంఉండే వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి.

మాకొద్దీ బిపి, షుగర్ గోలీలు!

హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : ఆస్పత్రుల్లో ఉచితంగా ఇస్తున్న బీపీ, షుగర్ ట్యాబ్లెట్లు బాధితులు తీసుకోవడం లేదు. వారికి ఉపయోగపడేలా కాంబినేషన్ డ్రగ్స్ ఇవ్వకపోవడమే అందుకు కారణమని క్షేత్రస్థాయి వైద్యసిబ్బంది చెబుతున్నారు. బీపీ, షుగర్ బాధితులకు వారి సమస్య తీవ్రతను బట్టి వైద్యులు కాంబినేషన్ డ్రగ్‌ను రాస్తుంటారు. కానీ ప్రస్తుతం వైద్యశాఖ సింగిల్ డ్రగ్స్‌నే ఇస్తోంది. బీపీ బాదితులకు టెల్మీసార్టాన్ (20ఎంజి, 40 ఎంజీ), ఆమ్లోడిపైన్ (5ఎంజి, 10 ఎంజి), ఆటోనెల్ (15 ఎంజీ), షుగర్ బాధితులకు మోట్‌ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ (500 ఎంజి, 1000 ఎంజీ), గ్లిమ్మిప్రైడ్ (2ఎంజి, 5ఎంజీ),, సిటాగ్లిప్టిన్ (50 ఎంజి), బిల్డాగ్లిప్టిన్ (50 ఎంజి) ఇలా వేర్వేరు ట్యాబ్లెట్లను ఇస్తోంది. బీపీతో బాధపడేవారిలో కొందరు తమ జీవనశైలిని మార్చుకుని సింగిల్ డ్రగ్స్‌తోనే దాన్ని అదుపులో ఉంచేవారున్నారు. కానీ అత్యధికులు అలా చేయలేక పోతున్నారు. దాంతో వారిలో ఒక స్టేజీ తర్వాత సింగిల్ డ్రగ్‌తో బీపీ నియంత్రణలోకి రాక..వైద్యులు కాంబినేషన్ డ్రగ్ సిఫారసు చేస్తున్నారు. ఉదాహరణకు ఒక రోగికి టెల్మిస్టార్టిన్‌తో పాటు ఆమ్లోడిపైన్‌ను కూడా కలిపి కాంబినేషన్ డ్రగ్‌ను వైద్యులు సిఫారసు చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో క్లోర్తాలిడోన్ కూడా కలిసి ఉండేలా ఔషధాల మిశ్రమాన్ని రికమెంట్ చేస్తున్నారు. షుగర్ సమస్య కూడా కొందరికి సింగిల్ డ్రగ్ వాడకం వల్ల ఆదుపులోకి రాదు. దాంతో వైద్యులు కాంబినేషన్ డ్రగ్‌ను పెడుతుంటారు.

వైద్యశాఖ ఇస్తున్న ఔషధాల్లో కాంబినేషన్ డ్రగ్స్ ఉండట్లేదు

వైద్యులు కాంబినేషన్ డ్రగ్స్ సిఫారసు చేస్తున్నా వైద్యశాఖ ఇస్తున్న ఔషధాల్లో కాంబినేషన్ డ్రగ్స్ ఉండట్లేదు. తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టిఎస్ఎంఎస్ఐడీసీ) అసలు ఇటువంటి కాంబినేషన్ డ్రగ్స్‌నే కొనుగోలు చేయట్లేదు. దీంతో వైద్య సిబ్బంది తమ వద్దకు వచ్చే రోగులకు ఈ మాత్రలను విడివిడిగా ఇస్తున్నారు. ఉదాహరణకు ఒక రోగికి బీపీ, షుగర్ ఉంటే రక్తపోటుకు రెండు రకాల ట్యాబ్లెట్లు, షుగర్‌కు మరో రెండు ట్యాబ్లెట్లు రాస్తున్నారు. దీంతో వారు నాలుగు రకాల మాత్రలను తీసుకోవాల్సి వస్తోంది. రోజూ ఇన్నేసి ట్యాబ్లెట్లను వెంటవెంటనే మింగేందుకు చాలా మంది రోగులు ఇష్టపడట్లేదు. ప్రధానంగా నగరంలో ఇలా నాలుగైదు రకాల ట్యాబ్లెట్లను తీసుకోవడం లేదని..మాకొద్దీ ట్యాబ్లెట్లు బాబోయ్ అంటున్నారని క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది చెబుతున్నారు. కాగా, బీపీ, షుగర్ రోగుల్లో 20 శాతం మందికి కాంబినేషన్ డ్రగ్స్ అవసరమవుతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు .దాదాపు అంతే శాతం మంది సర్కారు ఇచ్చే మందులను తీసుకోవట్లేదని, బయట మందుల దుకాణాల్లోనే వాటిని కొంటున్నారని క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది చెబుతున్నారు.

ఎందుకు ప్రొక్యూర్ చేయట్లేదంటే..

2016. 2019లో కేంద్రం రెండు, మూడు రకాలు కలిసిన ఔషధాల తయారీపై నిషేధం విధించింది. 2016లో సుమారు 364, 2019లో 150 కాంబినేషన్ డ్రగ్స్‌ను బ్యాన్ చేశారు. వీటిలో ప్రధానంగా నొప్పి నివారణ మందులు, శ్వాసకోశ సమస్యలకు సంబంధించిన ఔషధాలు, షుగర్, గ్యాస్ట్రోకు సంబంధించిన కాంబినేషన్ డ్రగ్స్ ఉన్నాయి. దీంతో మనదగ్గర కూడా టిఎస్ఎంఎస్ఐడీసీ కాంబినేషన్ డ్రగ్స్‌ను ప్రొక్యూర్ చేయట్లేదని అధికారులు చెబుతున్నారు. రెండు అంతకుమించి కలగలిపి ఉండే కాంబినేషన్ డ్రగ్స్ వల్ల అవసరానికి మించిన ఔషధ వినియోగం ఉంటుందన్న అభిప్రాయంలో వైద్యశాఖ ఉంది. అందుకే కాంబినేషన్ డ్రగ్స్‌ను ఇవ్వట్లేదు. సేకరించట్లేదు. అయితే షుగర్‌కు సంబంధించిన కాంబినేషన్ డ్రగ్స్‌పై నిషేధం ఉందికానీ, బీపీ మందులపై అలాంటి నిషేధమేదీ లేదని వైద్యనిపుణులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో కనీసం బీపీకైనా కాంబినేషన్ డ్రగ్స్ ఇవ్వాల్సిందిగా వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడే మలక్‌పేట ఐటి టవర్‌కు శంకుస్థాపన

మరో హైటెక్ సిటీగా మారనున్న మలక్‌పేట

ఐటి టవర్ ఏర్పాటుతో మలక్‌పేటకు మహర్దశ

శంకుస్థాపన చేయనున్న మంత్రి కెటిఆర్

మలక్‌పేట, అక్టోబరు 1 ప్రభాతవార్త : మలక్‌పేటలో ఐటి టవర్ ఏర్పాటు చేయనుండడంతో మలక్‌పేట రూపు రేఖలు మారబోతున్నాయి. పేరులోనే లక్ ఉన్న మలక్‌పేట ప్రాంతంలో ఐటి టవర్ ఏర్పాటు అవుతుండడంతో ఈ ప్రాంతానికి మహర్దశ పట్టనుంది. ఐటి రంగానికి పేరుగాంచిన హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట కూడా ఐటి సెక్టార్‌గా మారబోతుంది. అక్టోబర్ 2వ తేదీన ఐటి టవర్‌కు శంకుస్థాపన చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఐటి టవర్ ఏర్పాటుకోసం మూసారాంబాగ్ మాల్ వెనున ఉన్న క్వార్టర్స్‌ను తొలగించి సబంధిత అధికారులు అన్ని ఏర్పాటు చేస్తున్నారు. మంత్రి కెటిఆర్ ఐటి టవర్‌కు శంకుస్థాపన చేయనుండగా, గౌరవ అతిథులుగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు విచ్చేయనున్నారు.

మలక్‌పేట ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఐటి టవర్ ఏర్పాటు

జాతీయ రహదారి వెంబడి ఉన్న మలక్‌పేట ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఐటి టవర్ నిర్మించడానికి 2021 జూలైలో తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిఎస్ఐఐసి) అంగీకరించగా మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఈ ప్రాంతంలో ఐటి టవర్ ఏర్పాటుకు ఉన్న అనుకూలతల గురించి వివరించారు. విజయవాడ జాతీయ రహదారి సమీపంలోని సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ క్వార్టర్స్ ఉన్నాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత 80 శాతం క్వార్టర్లు ఖాళీగా ఉండడంతో ఈ ప్రాంతంలో ఐటి హబ్ ఏర్పాటుకు అనుకూలంగా ఉందని ఎమ్మెల్యే బలాల ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు ఐటి నిపుణుల బృందం ఈ ప్రాంతంలో పర్యటించి నివేదికను రూపొందించింది. ఐటి టవర్ ఏర్పాటుకు ఎంసి క్వార్టర్స్‌లో 10.33 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. రూ. 1032 కోట్ల వ్యయంతో 21 అంతస్తులతో దాదాపు 20 లక్షల చదరపు అడుగుల భారీ స్థాయిలో ఐటి టవర్‌ను నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. టిఎస్ఐఐసితో పాటు ఇతర సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో నిర్మించే ఐటి టవర్ శంకుస్థాపన కార్యక్రమాన్ని అక్టోబర్ 2వ తేదీన చేపట్టనున్నారు. తొలి దశలో సుమారు 10.35 ఎకరాలలో ఐటి టవర్‌ను నిర్మించనున్నారు. మొత్తం 44.20 ఎకరాలలో ఐటి టవర్స్ నిర్మాణం జరుగనుంది. 21 అంతస్తుల ఐటి టవర్ భవనానికి ఐటెక్ న్యూక్లియస్‌గా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఖరారు చేసింది. 4 సంవత్సరాల లో నిర్మాణపనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

ఐటి టవర్ నిర్మాణం నమూనా దృశ్యం

ఐటి టవర్ నియోజకవర్గ అభివృద్ధికి కీలకంగా మరనుంది: ఎమ్మెల్యే బలాల

అక్టోబర్ 2వ తేదీన ఉదయం మంత్రి కెటిఆర్, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ శంకుస్తాపన చేసి ఐటి టవర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తారని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల వివరించారు. ఐటి టవర్ మలక్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి కీలకంగా మారనుందని పేర్కొన్నారు. ఐటి టవర్ ఏర్పాటుతో హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల నిరుద్యోగులకు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నవభారతదేశంలో ప్రాజెక్టుల నిర్మాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

ప్రసంగిస్తున్న శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త: ఆధునిక భారతదేశంలో వివిధ ప్రాజెక్టుల రూపకర్త, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో భారత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య యాదిలో కార్యక్రమం త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన గానసభలోని కళాసుబ్బారావు కళావేదిక లో జరిగింది. సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రతిభను చాటిన విశ్వేశ్వరయ్య నైజామ్ కాలంలో ఆయన ఆహ్వానం మేర మూసీనదిపై వరదలు రాకుండా వంతెన నిర్మాణంలో సూచనలు చేసిన విశ్వేశ్వరయ్య తెలంగాణ ప్రాంతంలో మంచినీరు అందించే ప్రాజెక్టులను నిర్మాణంలో భాగస్వామి అయినారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వసాహితి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బి.జయరాములు, ప్రముఖ సంఘసేవకులు శ్రీమణి, త్యాగరాయ గానసభ పాలకమండలి సభ్యుడు తాళ్ళపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

భార్య, కుమారుడిని చంపి..

బెయిల్‌పై వచ్చి ఆత్మహత్య

ధన్‌రాజ్, లావణ్య దంపతుల ఫైల్‌ఫొటో

హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : నగర శివారు ప్రాంతంలోని అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలోని అనాజ్‌పూర్ గ్రామంలో ఓ వ్యక్తి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన ధన్‌రాజ్.. 6 నెలల కిందట తన భార్య, మూడు నెలల కుమారుడిని దారుణంగా హత్య చేశాడు. భార్య లావణ్యపై గొడ్డలితో దాడి చేసి హతమార్చాడు. అనంతరం 3 నెలల పసికందును నీటి సంపులో పడేసి చంపేశాడు. ఈ కేసులో ధన్‌రాజ్‌ను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు పంపారు. గత నెలలో బెయిల్‌పై బయటకు వచ్చిన ధన్‌రాజ్‌తో మాట్లాడేందుకు బంధువులు, గ్రామస్థులు విముఖత చూపారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ధన్‌రాజ్ ఆదివారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్

రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లను ఊడుస్తున్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, అక్టోబరు 1ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు కొద్ది రోజులకే పరి మితం కాకుండా, ఒక ప్రక్రియగా చేపట్టాలని, నెలలో ఒక రోజు విధిగా ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత కోసం ఒక గంట పాటు శ్రమదానం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, కార్మిక శాఖ కార్యాలయం, చిక్కడపల్లి తదితర ప్రాంతాలలో బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ ఆధ్వర్యంలో రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి చీపురుపట్టి రోడ్లు శుభ్రం చేశారు. స్వాతంత్రోద్యమ సమయంలో కూడా గాంధీజీ స్వచ్ఛతను పాటించడంలో ముందుండేవారని అన్నారు. పరిశుభ్రత లోపం కారణంగా వివిధ రకాల వ్యాధులు బారినపడి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తమతమ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కలిగి ఉండటం చాలా ముఖ్యమన్నారు. అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్‌లో డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బిజెపి నగర నాయకులు చర్ల గోపాల్‌రెడ్డి, గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి నేతలు ఓ.శ్రీకాంత్, నేతలు ఉమేశ్, పి.నర్సింగరావు, నవీన్ కుమార్, సురేశ్, రవిమన్యు, లక్ష్మణ్‌యాదవ్, సాయికుమార్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కమిషనర్ సత్యనారాయణరావు

సిబ్బందితో కలిసి పాల్గొన్న కమీషనర్ సత్యనారాయణరావు

దుండిగల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ తాహీసేవా కార్యక్రమంలో భాగంగా దుండిగల్ పురపాలిక సంఘం ఆవరణలో సిబ్బందితో కలిసి కమీషనర్ సత్యనారాయణరావు గంట పాటు శ్రమదానం నిర్వహించి చెత్త, వ్యర్థాలను తొలగించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడం వలన అనేక వ్యాధుల భారీన పడే అవకాశం ఉందన్నారు. ఇంట్లో వెలువడే చెత్తను తడిపొడిగా వేర్వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందించాలని తెలిపారు. ప్రతిఒక్కరు భాద్యతగా వ్యవహరించి స్వచ్ఛ దుండిగల్‌కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్స్, మెప్మా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్య సంధ్య శీర్షికతో 47 మంది చిన్నారుల నృత్యం

సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త: సమృద్ధి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ (కూచిపూడి) 7వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యా భవన్‌లో నిత్య సంధ్య శీర్షికతో 47 మంది నృత్య విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్యం పేక్షకులను అకట్టుకున్నారు. వినాయక కౌత్వం, జతిస్వరం, త్యాగరాయ కీర్తన, తిల్లానాపైన చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను, తల్లిదండ్రుల మనసులను దోచారు. సమృద్ధి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ గురువు సంగీత చంద్రశేఖర్ గత 22 సంవత్సరాల నుంచి కూడిపూడి రంగంలో ఉంటూ గురువైనప్పటి నుంచి ఆమె గురువు డా .పి.రమాదేవి ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యాన్ని అభ్యసిస్తున్నారు. సంగీత చంద్రశేఖర్ జెఎన్‌టియులో బిటెక్ పట్టా పొంది ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ కూచిపూడిలో డిప్లోమో పూర్తిచేశారు.

తుకారాంగేట్ పీఎస్ పరిధిలో ముగ్గురు యువతులు అదృశ్యం

వరుసగా దీపిక, వైష్ణవి, మహా లక్ష్మి (పాతచిత్రాలు)

కంటోన్మెంట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: వేర్వేరు బస్తీల్లో నివాసం ఉంటున్న ముగ్గురు యువతులు అదృశ్యమైన ఆసంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌ఎస్పెక్టర్ అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం ఈస్ట్ మారేడ్‌పల్లి లోహియ నగర్‌లో నివాసం ఉంటున్న కె.నవీన్ కుమార్తె మహాలక్ష్మి (18) అనే యువతి ఈ నెల 29న ఆసుపత్రికి పోయి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటికి వెళ్లింది. అదే విధంగా వంట్లేపాం ద్రహిల్స్ ప్రాంతిమూర్తి కాలనీలో నివాసం ఉంటున్న జి.మాలిక కూతురు జి.వైష్ణవి 22, ఈ నెల 29న దోమల గూడకు పోయి వస్తానని రాకపోగా ఆటోలో వెళ్లింది. ఇంటికి తిరిగి అగర్వాల్ వడంతో ఇంటి యజమాని అదృత్తల్ పోలీసుల కు ఫిర్యాదు చేశాడు. వద్ద విధంగా అడ్డగుట్ట కమ్యూనిటీ హా నివాసం ఉంటున్న బి.బాలాజి భార్య దీపిక 26 ఈ నెల 30న ఇంటో ల్లి నుంచి బయటికి వెళ్లింది. అమె ఇంటికి తిరిగి రాకపోవడంతో భర్త బాలాజి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీఎసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అదృశ్యమైన యువతుల అచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ అంజనేయులు తెలిపారు.

ఉస్మానియాలో మౌలిక వసతులేవి?

పట్టించుకోని అధికారులు

పెచ్చులూడుతున్న పట్టించుకోరు

కులీకుత్‌బ్‌షా విభాగంపై పెరిగిన పిచ్చిమొక్కలు, కారుతున్న నీళ్లు

గోషామహల్, అక్టోబర్ 1ప్రభాతవార్త: శతాబ్దానికిపైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో నేడు అడుగఅడుగునా సమస్యలే రాజ్యమేలుతున్నాయి. ఈ ఆసుపత్రికి నిత్యం పేద సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులు వంద లాది మంది తరలివస్తుంటారు. రాష్ట్రంనుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తుంటారు. రాష్ట్రంలోనే ధర్మాసుత్రిగా పేరుగాంచిన ఉస్మానియా ఆసుపత్రిలో పేదలందరికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ తమకు సాటి లేరని నిరూపించుకుంటున్నారు. ఉస్మానియా ఆసు పత్రి లోపలికి అడుగుపెడితే ఈ ఊహాలు తారుమారయ్యేందుకుగాను ఒక్క నిమిషం కూడా పట్టదు. కారిడార్‌లోంచి వేసే చెత్తా చెదారంతో కూడా ఆసుపత్రి ఆపరిశుభ్రతగా మారుతుంది. ఉస్మానియా ఆసుపత్రిలోని కులీకుత్‌బ్‌షావిభాగం భవనంపై పిచ్చి మొక్కలు పెరిగి పోయాయి. దీనికి తోడు నీరు కారు తుంటాయి. పచ్చగా మారాయి. అదే విధంగా ఎంఆర్‌డి సెక్షన్ సమీపంలో ఉన్న వైద్యుల గ్రంథాలయంపై కూడా రాగి చెట్టు పెరిగి పెద్దదిగా మారుతుంది. ఇంజనీరింగ్ అధికారులు లేక సానిటేషన్ విభాగం అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. అంతేకాకుండా పిజి క్వార్టర్స్ వచ్చే దారి కూడా గుంతల మయంగా మారింది. ఇంజనీరింగ్ అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేయడంలేదు. చేసినా పనులకే కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వక పోవడంతో పనులు చేయడానికి ముందుకు రావడంలేదని తెలిసింది. సుమారు ఐదు ఆరు కోట్ల డబ్బులు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన ఉందని తెలిసింది. పెరుగుతన్న రోగులకు అనుగుణంగా ఆసుపత్రి స్థలం ఏమాత్రం సరిపోవడం లేదు. పాతభవనం మూసి దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పాతభవనానికి కూల్చి వేసే కన్న మరమ్మత్తులు చేయించి రోగులకు అందుబాటులో తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాతభవనంలో ఉన్న పాత పైపులైన్లు, విద్యుత్ వైర్లు తొలగించి, నూతనంగా పైపులైన్, మంచినీటి పైపులైన్లు, నూతన విద్యుత్ వైర్లను ఆధునీకరించడం ద్వారా మరో 50 సంవత్సరాల వరకు ఉపయోగంలో ఉంటుందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. 20 నుంచి 30 కోట్ల రూపాయలను కేటాయిస్తే పాతభవనానికి మరమ్మత్తులు, శ్లాబ్ తదితర పనులు చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత టిఎస్ఎంఐడిసి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆసుపత్రిలో ఎక్కడ చూసిన పిచ్చిమొక్కలు.. సుమారు 38 ఎకరాల విస్తరణంలో ఉన్న ఉస్మానియా ఆసుపత్రిలో ఎక్కడ చూసిన పిచ్చిమొక్కలు కనిపిస్తుంటాయి. ఎందుకు తొలగించడంలేదో అధికారులకే తెలియాలి.

ఉస్మానియా ఆసుపత్రి పెచ్చులూడుతున్న.. చారిత్రాత్మకమైన ఉస్మానియా ఆసుపత్రికి సుమారు శతాబ్దానికిపైగా చరిత్ర ఉంది. ఆసుపత్రిలో కులమతాలలు, పేదవాడు, దనవంతుడని తారతామ్యం లేకుండా ఎంతో మందికి ప్రాణాలు పోస్తుంది. ఐనప్పటికి ఆసుపత్రిపై పిచ్చిమొక్కలు పెరిగిపోతూ పెచ్చులూడిపోతున్నాయి. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ ఉన్నప్పటికి ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రి పరిరక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ

మిలాద్-ఉన్-నబీ సందర్భంగా చార్మినార్ వద్ద ర్యాలీ

చార్మినార్, అక్టోబరు 1 ప్రభాతవార్త : హైదరాబాద్ పాత నగరంలోని పలు ప్రాంతాలలో ఆదివారం మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. చార్మినార్ సమీపంలో వేదికలను ఏర్పాటు చేసి శాంతి ర్యాలీలకు స్వాగతం పలికారు. నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పాతబస్తీని సందర్శించి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఖాద్రియా ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఉల్ ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో వేలాది మంది పాల్గొన్నారు. పాతబస్తీలోని పలు ప్రాంతాలు నుంచి బయలు దేరిన శాంతి ర్యాలీలు చార్మినార్ వద్ద కలిసాయి. అక్కడ నుంచి చార్మినార్, గుల్జారాహౌస్, మదీనా, సాలార్‌జంగ్ మ్యూజియం రోడ్డు, మీరాలంమండి ప్రాంతాలలో శాంతి ర్యాలీలు కొనసాగాయి. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు పాతబస్తీలో ర్యాలీలు జరిగాయి. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ట్రాఫిక్‌ను వేరే ప్రాంతాలు మీదుగా మళ్లించారు. దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య ఆధ్వర్యంలో చార్మినార్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మొక్కలు నాటుతున్న టెలి కమ్యూనికేషన్ తెలంగాణ సర్కిల్ అధికారి ఎం.అనిత

బేగంబజార్, అక్టోబర్ 1ప్రభాతవార్త: చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టెలి కమ్యూనికేషన్ తెలంగాణ సర్కిల్ కంట్రోలర్ ఎం.అనిత కోరారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రిత్వశాఖ ఆదేశాను సారంగా స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాంపల్లిలోని కట్టెల మండి లోని ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాలలో గార్బేజీ ఫ్రీ ఇండియా అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంస్థలో మూత్రశాలలను శుభ్రంగా ఉంచుకోవాలని,చెత్తాచెదారం లేకుండా శుభ్ర పర్చుకోవాలని,అప్పుడే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతామన్నారు. గ్లోబల్ వార్మింగ్‌ను నివారించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని,అప్పుడే పరిశుభ్రమైన దేశంగా అవతరిస్తుందన్నారు.టెలి కమ్యూనికేషన్ తెలంగాణ సర్కిల్ సహాయ కంట్రోలర్ సి.ఎం.సంపర్ మాట్లాడుతూ మన పరిసరాలని కాకుండా చట్టు పక్కల పరిసరాలను శు భ్రంగా ఉంచుకున్నప్పుడు రాబోయే తరం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు.ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత ఈసేవ కార్యక్రమాన్ని మా పాఠశాలో నిర్వహిచడం చాలా ఆనందంగా ఉందన్నారు. పాఠశాలను పరిశుభ్రం చేయించారు.స్కూల్ అవరణలో కూడా పెయింటింగ్ వేశారు.ఈకో ఫ్రెండ్లీ చెత్తబుట్టాలను ఇచ్చారు.సిజిఎం ఆఫీసు నుంచి ఆంధ్ర విద్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో టెలి కమ్యూనికేషన్ అకౌంట్స్ ఆఫీసర్ టి.భాను,పాఠశాల ఉపాధ్యాయులు పి.హేమ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

సాయికిరణ్ యాదవ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ఈ నెల 3 నుంచి మోండా డివిజన్‌లోని ఆదయ్య నగర్‌లోని స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌లో తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ్సను నిర్వహించనున్నట్లు సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఆదయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సాయి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు పురస్క రించుకొని ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు సాయంత్రం రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతాయన్నారు. బాలుర వాలీబాల్ పోటీల్లో దక్షిణ మధ్య రైల్వే ఆర్మీ రెడ్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆర్మీగ్రీన్,లాల్ బహదూర్ స్టేడియం జట్లు పాల్గొంటాయన్నారు. అదే విధంగా బాలికల వాలీబాల్ జట్టు నుంచి జిహెచ్ఎంసి ఆదయ్య నగర్ ప్లేగ్రౌండ్, తూంకుంటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్, జింఖానా ప్లే గ్రౌండ్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ జట్లు పాల్గొంటాయన్నారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోఫీ,ప్రశంసపత్రాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, నాగులు, రాములు, జయరాజ్‌లు పాల్గొన్నారు.

పేద మధ్య తరగతి ప్రజల కోసం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం

మంత్రి తలసాని

పాన్ బజార్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాలు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట అక్టోబరు 1,ప్రభాతవార్త : పేద మధ్య తరగతి ప్రజల మేలు కోసమే ప్రభుత్వం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపడుతుందని,మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఆదివారం రాంగోపాల్‌పేట డివిజన్ పాన్‌బజార్‌లో రూ4.90కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫంక్షన్ హాలు నిర్వహణ కోసం పేద,మధ్య తరగతి ప్రజలు లక్షలాది రూపాయల అద్దెలను చెల్లించలుక ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారని,చెప్పారు.వారికి ఆ ఇబ్బందులను దూరం చేయాలనే ఆలోచనతోనే అన్ని సౌకర్యాలతో కూడిన ఫంక్షన్ హాల్స్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే నియోజకవర్గం పరిధిలోని బేగంపేట, బన్సీలాల్‌పేట లలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్‌ను నిర్మించామన్నారు.పాన్ బజార్ ప్రాంత ప్రజలకు కూడా వీలైనంత త్వరలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలును అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ రవికిరణ్,ఈఈ సుదర్శన్,వాటర్‌వర్క్స్ సీజీఎం ప్రభు,కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్,మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 6న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆత్మీయ సమ్మేళనం

గోషామహల్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేసిన గడ్డం శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : గోషామహల్ టికెట్ తనకు కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సిఎం కెసిఆర్ పూర్తి సర్వే నిర్వహించి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించానలి కోరారు. ఆదివారం కాచిగూడలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష ఓంప్రకాష్‌యాదవ్ దంపతులతో కలిసి మాట్లాడారు. ఈ నెల 6న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 10వేల మందితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి గోషామహల్ నియోజకవర్గంలో తన సత్తా చూపిస్తానని చెప్పారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమ్మేళనంలో హైందవి విద్యాసంస్థలో చదివిన విద్యార్థులతోపాటు, నియోజకవర్గానికి చెందిన ప్రజలు పాల్గొంటారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి, స్థానిక ప్రజల కోసం తాను అందించిన సేవలను గుర్తించి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించాలని ఈ సందర్భంగా సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు.

శ్రీభారతి సంగీత సాహిత్యాలసేవ అభినందనీయం

డాక్టర్ ఎం.లక్ష్మినారాయణాచార్యులుకు శ్రీభారతి ఆత్మీయ పురస్కారాన్ని అందించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త: శ్రీభారతి మ్యూజిక్ అకాడమి నిర్వహణలో జరుగుతున్న సంగీత, సాహిత్య సేవలు అభినందనీయం అని ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానస భలోని కళాదీక్షితులు కళావేదికలో శ్రీభారతి మ్యూజికన అకాడమి నిర్వహణలో విఖ్యాతన టుడు, పద్మ భూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్క రించుకుని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ గాయకుడు చింతలపాటి సురేశ్ ఆధ్వ ర్యంలో జరిగింది. తిరుమల గ్రూప్స్ అధినేత నంగునూరి చంద్రశేఖర్ పాల్గొని శ్రీభారతి అక్కినేని పురస్కా రాలను అందించి గౌరవించారు. బిహెచ్‌పి విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఆఫ్ డివైనిటి అవార్డుగ్రహీ, ప్రముఖ ఆధాయత్మిక యోగా గురువు డాక్టర్ ఎం.లక్ష్మినారాయణాచార్యులుకు శ్రీభారతి ఆత్మీయ పురస్కారాలను ప్రసంగించి గౌరవించారు. శ్రీభారతి-అక్కినేని జీవన సాఫల్య పురస్కారం, విశ్వకళాచైతన్యభారతి బిరుదును ఎన్టీఆర్ తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారగ్రహీత, ప్రముఖ దర్శక నిర్మాత నిట్ట గోపాల కృష్ణ (లక్ష్మణరేఖ ఫేమ్)కు, శ్రీభారతి-అక్కినేని 'నట చైతన్యభారతి' బిరుదును ప్రముఖ సినీ నటులు పృథ్వీరాజ్‌కు అందించగా, శ్రీభారతి ఆత్మీయ పురస్కారాన్ని ప్రముఖ జ్యోతిష్య విద్వాన్, 'విశ్వ కళాచైతన్య భారతి' డాక్టర్ బ్రహ్మశ్రీ పెద్దింటి రామంకు అందించి గౌరవించారు. భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు టిఎస్వీ.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమెరికాలోని వాలీ వేదిక ప్రతినిధి కె.శారద, మిమిక్రి కళాకారుడు ఆర్‌సీఎం.రాజు శ్రీనివాస్, బి.సాయిబాబు, నాదస్వర నిపుణులు షేక్ హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ నిర్వాహకులు చింతలపాటి సురేశ్ స్వా గతం పలుకుతూ అక్కినేనితో తమసంస్థకున్న అనుబంధాన్ని వివరించారు. డాక్టర్ సత్య అభినందనలు తెలపగా తొలుత చింతలపాటి సురేశ్, భువన కృతి,శర్వాని, నేహా, అనూరాధ, వైష్ణవి పాడిన ఎన్నో పాటలు శ్రోతలను రంజింపచేశాయి.

రేషన్ డీలర్లకు ప్రభుత్వం కమిషన్ పెంచినందుకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ ప్రతి నిధులు నాయికోటి రాజు,పుస్తె శ్రీకాంత్‌లు ధన్యవాదాలు తెలియజేస్తున్న దృశ్యం

5వ వార్డు గాంధీ నగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి : లాస్య

కంటోన్మెంట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. అదివారం 5వ వార్డులోని మహాత్మ గాంధీ నగర్‌లో పాదయాత్ర జరిపి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహ్మ, పెంట శ్రీహరి, గంట రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారి సభ్యులు ప్రజలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయం

వడ్డేపల్లి రాజేశ్వరరావు

అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : సమాజ శ్రేయస్సు కోసం బ్రహ్మకుమారీస్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. ఆదివారం ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయంలో బ్రహ్మ కుమారీస్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా బ్రహ్మ కుమారీస్ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో స్వచ్ఛతహి సేవా

స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృంధావన్ కాలనీలో ఆదివారం స్వచ్ఛతహి సేవా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో పాల్గొని తమ విధిగా తమ ఇండ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఉడుత లక్ష్మి,రావుల భాస్కర్,పాండు యాదవ్,కె.బాబు,శివరాజు,నాగమణి,నర్సింహారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కృష్ణాయాదవ్‌ను కలిసిన బిజెపి నాయకులు

మాజీ మంత్రి కృష్ణాయాదవ్‌ను సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ సన్మానిస్తున్న దృశ్యం

యాకుత్‌పుర,అక్టోబరు 1 ప్రభాతవార్త : బిజెపిలో చేరిన పాతబస్తీకి చెందిన మాజీమంత్రి సి.కృష్ణా యాదవ్‌ను చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మీర్‌ఫిరాసత్ అలీ బాక్రీ ఆధ్వర్యంలో నూర్‌ఖాన్‌బజార్‌లో జరిగిన కార్యక్ర మంలో బిజెపి నాయకులు కలిసి సన్మానించారు.

ప్రేమ్ జీవన్ జైస్వాల్ మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి అంకితభావంతో సేవలు అందించిన ప్రేమ్ జీవన్ జైస్వాల్ మరణం పార్టీకి తీరని లోటని సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించిన ప్రేమ్ జైస్వాల్ కుటుంబసభ్యులకు ఆయన సానుభూతి తెలియచేశారు. ఈ సందర్భంగా సాయిబాబా ఒక ప్రకటన విడుదల చేస్తూ గోషామహల్ నియోజకవర్గానికి చెందిన ప్రేమ్ జీవన్ జైస్వాల్ 1986 జీహెచ్ఎంసీ ఎన్నికలలో సుల్తాన్‌బజార్ డివిజన్ నుండి కార్పోరేటర్‌గా గెలుపొంది, నాటి నుండి నేటి వరకు సేవలు పార్టీకి అందించారని గుర్తుచేశారు.

నాదర్‌గుల్ గ్రామంలో నవచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోరూ.3.2 లక్షలకు వేలంలో లడ్డూను పొందిన పన్నాల కృష్ణారెడ్డి

మహాత్మా గాంధీ బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

పేద మహిళలకు వస్త్రాలను పంపిణి చేస్తున్న ఎం.వంశీ

సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధీ బోదించిన సత్యం, ఆహింస, పరమ ధర్మంను ప్రతి ఒక్కరూ పాటించాలని జెన్‌సార్ కంపెనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, సంఘ సంస్కర్త ఎం.వంశీ చెప్పారు. ప్రపంచంలోని ఆనేక దేశాలలో గాంధీ చేసిన బోధనలను ప్రజలు అచరిస్తూ గాంధీ విగ్రహాలకు పూజలు చేస్తున్నారని, అలాగే మన దేశంలో కూడా ఆ అచరణ కొనసాగుతున్నదన్నారు. దురదృష్టవశాత్తు మన దేశంలో కొంత మంది గాంధీ బోధనలు పట్టించుకోవడం లేదన్నారు. గాంధీ జయంతి, దసరా పండు గని పురస్కరించుకుని శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ నిరుపేద, వృద్ధ మహిళలకు ఉచితంగా నూతన వస్త్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, డాక్టర్ రోజా, ఇంజనీర్ కార్తిక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ లీగ్ 3 కరపత్రం ఆవిష్కరణ

మలక్‌పేట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : మలక్‌పేట్ శ్రీకృపా మార్కెట్ హోల్ అండ్ టిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 8వ తేది వరకు స్పోర్ట్స్ లీగ్..3 క్రీడా పోటీలను అల్మాస్ గూడలోని మాస్టర్స్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కా చంద్రమోహన్ పేర్కొన్నారు. ఆటల పోటీలకు సంభందించిన కరపత్రాలను రాజేస్ అగర్వాల్, రూపేష్ అగర్వాల్ దీపక్ మోడి, కోషాది కారి పరశురామ్‌తలో కలిసి ఆవిష్కరించారు.

ప్రత్యర్థి ఎవ్వరైనా బంపర్ మెజార్టీతో గెలుస్తా: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీ గెలువబోతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ప్రత్యర్థి ఎవరైనా పర్వలేదని,తన గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. ఆదివారం కాచిగూడ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. భూమన్నగల్లి, లింగంపల్లిలో 20లక్షల వ్యయంతో డ్రైనేజీ పైప్‌లైన్ల పనులకు స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం లింగంపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల్లో అంబర్‌పేట నుండి 1016 ఓట్ల మెజార్టీతో గెలిచానని, ఈసారి మాత్రం ప్రజల మద్దతుతో బంపర్ మెజార్టీ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు ప్రత్యర్థి ఎవ్వరైనా..ఏ పార్టీ అయినా పర్వలేదన్నారు. 'అంబర్‌పేట అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్నా. ఉదయం 5.30 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నావద్దనే ఉండే నా సెల్‌ఫోన్‌కు వచ్చే ప్రతి కాల్స్‌కు నేనే మాట్లాడుతా, వారి బాధలు, సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తా, ఉదయం 5.30గంటల నుంచే నా ఇంటికి వచ్చే ప్రతి వ్యక్తిని కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటా. వారికి చేదోడుగా నిలుస్తున్నా'..అంటూ ఎమ్మెల్యే కాలేరు అనునిత్యం ప్రజలతో ఉంటున్న అనుబంధాన్ని గుర్తుచేశారు. అంబర్‌పేట నియోజకవర్గం ప్రజలకు 3వేల మందికి డబల్ బెడ్‌రూమ్‌లు ఉచితంగా పంపిణి చేశానని, మరో 3వేల మందికి గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపచేశానని చెప్పారు. సుమారు 4వేల మందికి 20కోట్ల సిఎంఆర్ఎఫ్ కింద చెక్కులు పంపిణి చేశానని చెప్పారు. ఇటీవల 52 కోట్లతో మంత్రి కెటిఆర్‌తో కలిసి ముసరాంబాగ్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కర్నాటక సాహిత్య మందిర్‌కు 5కోట్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. కాచిగూడ డివిజన్‌లో 18 కోట్ల విలువగల జలమండలి పనులకు టెండర్లకు పెట్టడం జరిగిందన్నారు. 15 కోట్లతో చేపట్టిన నారాయణగూడ మోడల్ రైతు మార్కెట్‌ను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఇటీవల అంబర్‌పేటలో ముస్లీం స్మశాన వాటిక, బాగ్‌అంబర్‌పేటలో హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దిడ్డి రాంబాబు, డాక్టర్ శిరీష ఓంప్రకాష్‌యాదవ్, సునిల్ బిడ్లాని, భీష్మ, పెంట రమేష్, బిజెపి సీనియర్ నాయకుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు: ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేటలోని శ్రీరామ్‌స్కేటింగ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహిస్తున్న ఇంటర్‌స్కూల్ స్కేటింగ్ పోటీలకు ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ముఖ్య అతిథిగా హాజరై ఇండియన్ ఫ్రాస్టెస్ట్ స్కేటర్, ఆసియన్ మెడలిస్ట్ నిఖిలేష్ తబానేతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగాల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు తగిన గుర్తింపునిస్తుందని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు, మెడల్స్‌ను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో రూ3లక్షల2వేలు పలికిన గణనాథుని లడ్డూ

భరత్‌పటేల్‌కు లడ్డూను అందజేస్తున్న ఉత్సవకమిటి సభ్యులు

దుండిగల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి దుండిగల్ గ్రామంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన గణపయ్య నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. ఈసందర్భంగా స్వామివారి లడ్డూను వేలం పాటలో రూ.3లక్షల2వేలకు భరత్‌పటేల్ దక్కించుకున్నారు. ఉత్సవ కమిటి సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి స్వామి వారి లడ్డూను అందజేశారు. అనంతరం భరత్‌పటేల్ మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణపయ్య లడ్డూను కైవసం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, సంఘం నాయకులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

73వేల 5వందలకు లడ్డును కైవసం

వివేకానందనగర్‌లో శ్రీగణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద రూ.73వేల 5వందలకు లడ్డును కైవసం చేసుకున్న బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంతు హరికృష్ణ

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపులో భాగంగా 13వ రోజు అయిన శ్రీగణేష్ యూ త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపం వద్ద 13వరోజు నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం పాట నిర్వహించారు. డివిజన్ బిజేపి ప్రధాన కార్యదర్శి బొంతు హరికృష్ణ రూ.73వేల5వందలకు లడ్డును కైవసం చేసుకున్నారు.

టియుడబ్ల్యూజే ఆందోళన విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

జీడిమెట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త: గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టనున్న ఆందోళన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు భాగస్వాములు కావాలని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు కోరారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడేటేడ్ జర్నలిస్టులకు రైల్వేపాస్‌లను పునరుద్ధరించాలనే డిమాండ్లతో జయంతి రోజైన అక్టోబర్ 2న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) ఆందోళన కార్యక్ర మానికి పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని మన జిల్లాలో జర్నలిస్టులు విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో జర్నలిస్టులు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాం

మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

సురేష్‌రెడ్డి సత్కరిస్తున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు

జీడిమెట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త : సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సిం

నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి

ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ

సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న అరికెపూడి గాంధీ, కార్పోరేటర్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి తనవంతుగా శాయశక్తుల కృషి చేస్తామని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్‌లో సుమారు మూడు కోట్ల నలభై ఆరు లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్నటువంటి బిటి, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ శంకు స్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలిం గంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధుల తో తన వంతు కృషిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడ తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పోరే టర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద భాస్కరరావు, చంద్రకాంత్‌రావు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకా మిలాద్ ఉన్ నబి : శ్రీగణేష్

కంటోన్మెంట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: మిలాద్ ఉన్ నబి

మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న శ్రీగణేష్

వేడుకలను పురస్కరించుకొని ఆదివారం తాడ్‌బండ్‌లోని మజీద్ వద్ద ముస్లిం మైనార్టీలు నిర్వహించిన వేడుకలకు ఎస్.జి.ఎఫ్ అధినేత ఎన్.శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజా, ఖలీల్, సోబియాన్, ఉసముద్దీన్, జహింగీర్, అ ప్రప్, పాషా తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో శ్రమదానం

శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న భాజపా సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : జాతిపిత మహా త్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వచ్ఛాంజలి కార్యక్రమం పిలుపు మేరకు ఆదివారం షేక్‌పేట్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛ శ్రమదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాజపా సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్ష ురాలు జూటూరు కీర్తిరెడ్డి మాట్లాడుతూ మన పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిద న్నారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ బిజెపి యువ నాయకులు అయ్యప్పగౌడ్, కేశవ్, నవీన్, విజయ్, సాయి, నరేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్ చౌరస్తాలో క్లీన్లినెస్

క్లీన్లినెస్‌లో పాల్గొన్న జూబ్లీహిల్స్ డివిజన్ కార్పోరేటర్ వెల్దండ వెంకటేష్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ డివిజన్ గౌతమ్ నగర్ చౌరస్తా వద్ద ఆదివారం జిహెచ్ఎంసి ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్లీన్లినెస్ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కార్పోరేటర్ వెల్దండ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు జూబ్లీహిల్స్ డివిజన్ వార్డు ఆఫీస్ ఇంచార్జీ, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ సంజయ్‌సింగ్, ఎస్ఎఫ్ఏ సూపర్‌వైజర్ మహేందర్, రాజు, ఎస్ఎఫ్ఏ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఒయూలో శ్రమదానం చేసిన ఎన్‌సీసీ విద్యార్థులు

తార్నాక, అక్టోబర్ 1 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోది స్వచ్ఛతాహి సేవా కార్యక్రమానికి పులుపు నిచ్చిన నేపథ్యంలో ఆదివారం ఓ.యూ లోని ల్యాండేస్కేప్ గార్డెన్ వద్ద ఎన్‌సీసీ విద్యార్థులు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. 2(టీ) ఏఐఆర్ ఎస్‌క్యూఎన్(టెక్) ఎన్‌సీసీ సికింద్రాబాద్ గ్రూప్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు ఓ.యూలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. అనం తరం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ర్యాలీ నిర్వ హించి పరి సరాలను శుభ్రం చేయాలని నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా ఎయిర్ వింగ్‌కు చెందిన ఆఫీసర్లు ప్రతాప్ సింగ్, ఎస్‌జీటీ పవన్, డబ్ల్యూఓ ఎస్.కె.షాహ్ మాట్లాడుతూ అందరికోసం ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తచెదారాన్ని ఎప్పటికప్పుడు తీసివేయాలని సూచించారు. గాంధీజీ పరిసరాల పరిశుభ్రతకు ఎంతో ప్రా ముఖ్యత నిచ్చారని ఆయన బాటలో మనమందరం నడు వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్లు కెప్టెన్ వేణుగోపాల్, ఒ.ఎం సింగ్, పి.సింగ్, రాజేష్, ఉమేష్, వై.పి.సింగ్, హరి, దేవ్ నాథ్, ఏఎన్ఓ సుమన్, ఏటీవో వంశితో పాటు పలువురు పాల్గొన్నారు.

పర్యావరణం.. పరిశుభ్రతతో అంటువ్యాధులకు దూరం

స్వచ్ఛత హీసేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు

బేగంపేట అక్టోబరు 1,ప్రభాతవార్త : బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం స్వచ్ఛ త హీ సేవా ప్రచార కార్యక్రమంలో భాగం గా ఫిక్కీ సెంట్రల్ కమిటీతో కలిసి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు స్వచ్ఛత పరిశు భ్రత కార్యక్రమం నిర్వహిం చారు. వైఈఎల్ఓ ఛైర్మన్ ఆర్తిషా,ఫిక్కీ డైరక్టర్ రాజీవ్ జూలకంటి వారి బృందం పాల్గొని విధ్యార్థులను ఉత్తేజ పరిచారు.స్వచ్ఛ భారత్ దివస్ ఇదియన్ స్వచ్ఛత లీగ్ అనే ఏకైక లక్ష్యంతో సాగే ఈ కార్యక్రమం విధ్యార్థులకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చింది.నాకుటుంబం కోసం.నా సమాజం కోసం నా గ్రామం కోసం అనే భావన తో ముందుకు సాగుతా మని పర్యావరణ పరిశుభ్రతను పాటించడం ద్వారా అంటు వ్యాధులు ప్రభల కుండా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ డా.ఎమ్ వసుద,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా జి.నర్సింలు, డా.డి.సరిత,ఎమ్ మధుకర్,సరోజనీ చక్రవర్తి, డి.ప్రసన్న అధ్యాపకులు విధ్యార్థి,వాలెంటీర్లు పాల్గొన్నారు.

నిజాంపేట స్వచ్ఛతకు ప్రతిఒక్కరు కృషి చేయాలి: మేయర్ నీలారెడ్డి

ప్రశంసాపత్రాలను అందజేస్తున్న మేయర్ నీలారెడ్డి

నిజాంపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త: నిజాంపేట స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేయర్ కొలన్ నీలారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛత హై సేవా కార్యక్రమం లో భాగంగా ఏక్‌తరికి ఏక్ గంట ఏక్‌సాత్ పేరుతో ఒక గంట పాటు భవ్యాస్ ఆనం దం, తుర్కాచెరువు, బండారి లేవుట్‌ల వద్ద నిజాంపేట స్వచ్ఛ ఫైటర్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని చెత్తను తొలగించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలని సూచించారు. కార్యక్రమంలో కమీషనర్ రామకృష్ణరావు, కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, దేవి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, చందుముదిరాజ్, యువనాయకులు, మహిళానాయకులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు, విద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి కృషి: కెఎం.ప్రతాప్

సీనియర్ సిటిజన్స్‌ను సత్కరిస్తున్న కెఎం.ప్రతాప్

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటి జన్స్ భవనంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కెఎం.ప్రతాప్ ముక్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ వారు వయోవృద్ధులందరికి పెన్షన్ వచ్చేలా చూడాలని, వైద్యశాలలో ఉచితంగా వైద్యపరీక్షలు చేయించి మందులు ఇప్పించాలన్నారు. ప్రతి తల్లిదండ్రు లు పిల్లలకు మంచి సంస్కారాన్ని నేర్పిస్తే, వారు కూడా పెద్దయ్యాక వారి తల్లిదండ్రులను చక్కగా చూసుకోగలరన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి రత్న మురళిగౌడ్, సంయుక్త కార్యదర్శి బండి భిక్షపతిగౌడ్, ఉపాధ్యక్షులు నరహరిగౌడ్, రామన్, లింగంగౌడ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను పట్టించుకోని కాంగ్రెస్

బిఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శ్రీనునాయక్

తార్నాక, అక్టోబరు 1 ప్రభాతవార్త :గిరిజనులను ఏనాడు కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని సీఎం కేసీఆర్ గిరిజనుల రిజర్వేషన్ కోసం సీఎం కేసీఆర్ కృషి చేశారని బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఒ.యూ శ్రీనునాయక్ పేర్కొన్నారు. గిరిజన రిజర్వేషన్ వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట శ్రీనునాయక్ ఆధ్వర్యంలో సీఎం కేసీర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి చిత్తశుద్ది ఉంటే గిరిజనులకు ఎన్ని సీట్లు ఇస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లుతున్న సీఎం కేసీఆర్ మరో సారి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ గిరిజనుల కోసం ఏమి చేశారని ప్రశ్నించారు. ఆయన ఏమి మోహం పెట్టుకొని రాష్ట్రానికి వస్తున్నారని ప్రశ్నించారు. ఆయన కేవలం ఓట్ల కోసమే ఇక్కడికి వస్తున్నారనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు రవీందర్ నాయక్, నవీన్ నాయక్, గోపి నాయక్, వాగ్యానాయక్, కిరణ్, ప్రవీన్, సంతోష్, మధునాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి

సీనియర్ సీఎంఓ,హెచ్ఏజి ఇంచార్జి ఆఫ్ డిస్పెన్సరీ నెంబర్ 6సీజిహెచ్ఎస్ డా.కె.వెంకటేశ్వర్లు

కేంద్రీయ సదన్ బిల్డింగ్ కోఠి లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సీఎంఓ,హెచ్ఏజి ఇంచార్జి ఆఫ్ డిస్పెన్సరీ నెంబర్ 6సీజిహెచ్ఎస్ డా.కె.వెంకటేశ్వర్లు

హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ పరిసరాల పరి శుభ్రతను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీనియర్ సీఎంఓ,హెచ్ఏజి ఇంచార్జి ఆఫ్ డిస్పెన్సరీ నెంబర్ 6సీజిహెచ్ఎస్ డా.కె.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్వచ్ఛ భారత్ దివస్ ఇండియన్ స్వచ్ఛత్ లీగ్ కార్యక్రమంలో భాగంగా కోఠిలోని కేంద్రీయ సదన్ బిల్డింగ్ లో స్వచ్ఛత హి సేవా క్యాంపెన్‌లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిల్డింగ్ ఆవరణలో పేరుకు పోయిన చెత్తా చెదారాలను ఇతర వైద్య సిబ్బందితో కల్సి తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యంగా ఉంటాము అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.ఎప్పటి కప్పుడు చెత్తను తొలగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీజీహెచ్ఎస్ ఎస్ ఎమ్ ఓ డా.బిట్ల రమేష్,డా.ఎల్.పవన్‌కుమార్,డా,సోహెలా ముభాషేర్,డాఎస్.రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ గణేష్ వేలం లడ్డూ రేవంత్‌రెడ్డికి అందజేత

రేవంత్‌రెడ్డికి బడంగ్‌పేట్ వేలం లడ్డూను అందజేస్తున్న వేలం విజేత పెద్దబావి వెంకట్‌రెడ్డి కుటుంబం

సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: బాలాపూర్ తర్వాత లడ్డూ వేలాల్లో గత రెండు దశాబ్దాలకు పైగా విశేష ప్రా చుర్యం పొందుతూ వస్తున్న బడంగ్‌పేట్ గ్రామ ప్రధాన గణేష్ లడ్డూ ప్రసాదాన్ని వేలం విజేత అయిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్దబావి వెంకట్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఇటీవల జరిగిన వేలంలో వెంకట్‌రెడ్డి అందరి కంటే ఎక్కువగా రూ.17 లక్షలకు పాట పాడి ప్రతిష్టాత్మక లడ్డూను దక్కించుకోవడం జరిగింది. ఆదివారం ఆయన తన సతీమణి పెద్దబావి పుష్పలత, కుమారుడు పెద్దబావి మధు కర్‌రెడ్డి, పలువురు పార్టీ కార్యకర్తలతో కలిసి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ వేలం లడ్డూను రేవంత్‌రెడ్డికి ఆయన నివాసంలో అందజేశారు.

శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి 1400 కార్లతో మైనంపల్లి ర్యాలీ

అల్వాల్, అక్టోబరు 1 ప్రభాతవార్త: కాంగ్రెస్ గూటికి చేరి ఢిల్లీలో ఉన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నేడు నగరంలో అడుగు పెట్టనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి 1400 కార్లుతో మోగా ర్యాలీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మద్యాహ్నం 2.30 గంటలకు మైనంపల్లి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా మల్కాజిగిరికి చేరుకుంటారు. మల్కాజిగిరి నుంచి నేరుగా కొంపల్లికి వెళతారు. ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ శ్రేణులుతో కలిసి సమావేశం అవుతారు. సమావేశం అనంతరం మెదక్‌కు ఎమ్మెల్యే వెళతారు. సోమవారం ఎమ్మెల్యే షెడ్యూల్ ఇది కాగా ర్యాలీలో పాల్గొనడానికి ఆదివారం ఆయన శ్రేయోభిషాలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ జిల్లాలు నుంచి నగరానికి వచ్చారు. మల్కాజిగిరి నియోజవర్గం పార్టీ నేతలు అల్వాల్ లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ర్యాలీ విజయవంతం చేయడానికి సమాలోచనలు చేయడం జరిగిం ది. గతంలో ఎన్నడూ లేని విధంగా ర్యాలీ ఉండాలని నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ మల్కా జిగిరి, మెదక్ అసెంబ్లీ టిక్కెట్లు మైనంపల్లి ఆయన తనయుడు రోహిత్‌కు ఇవ్వడానికి సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం ఉంది. గత వారం రోజులుగా ఎమ్మెల్యే ఢిల్లీలో మకాం వేసి ఉన్నారు. అధిష్టానం నుంచి విస్పష్టమైన హామీ వచ్చిన నేపథ్యంలో ఆయన నగరంలో అడుగు పెడుతున్నట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీతో పాటుగా ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే, రాష్ట్ర వ్యవహాలు ఇన్‌చార్జ్, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇతర ప్రధాన నేతలుతో ఆయన పలుమార్లు సమావేశం అయ్యారు. రెండు సీట్లుతో పాటుగా జిహెచ్ఎంసి, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలు పరిధిలోని పలు నియోజవర్గాలు బాధ్యతలను మైనంపల్లికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. మల్కాజిగిరి, మెదక్‌లలో కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల సర్వే నిర్వహించింది. రెండు సీట్లులో మైనంపల్లితో పాటుగా కోడుకు రోహిత్ గెలిచే అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయని సర్వేలు తేల్చినట్లు సమాచారం. ఎమ్మెల్యే సైతం గత వారం రోజు లుగా మల్కాజిగిరిలో ప్రైవేట్ సర్వే చేయించారు. స్వతంత్రుడిగా బరిలో ఉంటే పరిస్థితిని, కాంగ్రెస్ నుంచి పోటీలో ఉంటే ఫలితం ఎలా ఉంటుందనే దానిపై ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో ఉంటే 48శాతం, కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిస్తే 75శాతం మంది ప్రజలు మద్దతు తెలిపినట్ల విశ్వసనీయ సమాచారం.

నేడు అల్వాల్ సర్కిల్ మూడు డివిజన్లుకు చెందిన కార్యకర్తల రాజీనామాలు

ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఆయనకు మద్దతుగా ఉన్న అల్వాల్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లుకు చెందిన నేతలు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ర్యాలీగా మల్కాజిగిరి వరకు ఎమ్మెల్యే వస్తారు. అక్కడ నుంచి నేరుగా కొంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌కు చేరుకుంటారు. ఎమ్మెల్యే సమక్షంలో ఇద్దరు కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు బిఆర్ఎస్‌కు రాజీనమా చేయడం జరుగుతుంది.

మలక్‌పేట్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం: అజం అలి

మాట్లాడుతున్న అజం అలి, తీగల అజిత్ రెడ్డి

మలక్‌పేట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : మలక్‌పేట్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ ఇంచార్జి అజం అలి పేర్కొన్నారు. అజాంపురలోని అజాం ఫంక్షన్ హాల్లో నియోజకవర్గం అభ్యర్థి తీగల అజిత్ రెడ్డితో కలిసి నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో టీఆర్ఎస్ పార్టీనీ మరింత పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తీగల సునరితరెడ్డి, చైర్‌పర్సన్ అనితానాయక్, వైస్ చైర్మన్ భూమేష్, లాయక్ అలి, చల్లూరి రఘునందన్ రెడ్డి, జగన్, హయత్ హుస్సేన్ అబీబ్,మారుతి,కామేష్, శ్రీనివాస్ రెడ్డి, తేళ్ల మహేష్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.

రామంతాపూర్ మహంకాళి ఆలయ పునః నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు

రాజీవ్‌గాంధీనగర్ చౌరస్తాలో బస్సు ప్రారంభం

రాజీవ్‌గాంధీనగర్ చౌరస్తాలో నూతనంగా టియస్ఆర్‌టిసి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : బస్తీలు ఏర్పడి దశాబ్ద కాలాలు గడుస్తున్న ఆప్రాంతానికి ఇప్పటివరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో స్థానికంగా ప్రజలు కిలో మీటర్ల కొద్ది నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది అయితే ఇటీవల రాజీవ్‌గాంధీనగర్ సబ్దార్‌నగర్ బస్తీలలో స్థానిక శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు పాదయాత్ర చేయడంతో స్థానికంగా ప్రజలు తమ ప్రాంతానికి బస్సు సౌకర్యం కల్పిం చాలని కోరారు. అందుకు ఆయన వెంటనే స్పందించి సియస్ ఆర్‌టిసి అధికారులతో మాట్లాడారు.ప్రాంతంలో జనాభా అధికంగా ఉండటంతో కాలేజీ లకు పాఠశాలలకు వ్యాపారాలకు వెళ్ళే వారందరికి సౌకర్యంగా ఉండేలా బస్సు సౌకర్యం కల్పించారు. ఆదివారం టియస్ఆర్‌టిసి బస్సును స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ డిపో మానేజర్ ఇసాక్ తో కలిసి ప్రారంభించారు. రాజీవ్‌గాంధీనగర్ సబ్దార్‌నగర్ మీదుగా సికింద్రాబాద్ వరకు ఈ బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు. తమ ప్రాంతానికి బస్సు రావడంతో ఆప్రాంత ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అద్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, ఏ బ్లాక్ అధ్యక్షులు రమేష్, అస్లాం, షేక్ రఫీక్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో సమస్యలు దూరం

మధురానగర్ కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : మన ప్రాం తాలను మనమే పరిశు భ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని ఇది మన చేతుల్లో పనేనని మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోడె సాంబ శివరావు తెలి యజేశారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురా నగర్ కాలనీలో ఆదివారం మధురానగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీలోని పలు ప్రాంతాలలో రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం చెత్తనంతా పోగు చేసి డస్ట్‌బిన్‌కు తరలించారు. ఈసందర్భంగా అధ్యక్షులు కోడె సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈకార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన ఇళ్ళు, రోడ్లు, పార్కుల్లో చెత్త, చెదారం లేకుండా చూసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. అంతేకాకుండా పరిసరాలు ఎంతో అందంగా ఉంటాయని అన్నారు. అందువల్లనే అసోసియేషన్ ముందుకు వచ్చి మాప్రాం తాన్ని పరిశుభ్రం చేసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.కల్యాణ చక్రవర్తి, కోశాధికారి ఉప్పలయ్య, కాలనీనేతలు సుధాకర్, బి.వెంకట్రావు, రాజేంద్రప్రసాద్, సి.హనుమంతరావు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లిలోని హెచ్ఐజి హౌజింగ్ క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే పర్యటన

చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లిలోని హెచ్ఐజి హౌజింగ్ క్వార్టర్స్ ప్రాంతాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదివారం బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సత్యనారాయణ, బండ్ల రాజు, శ్రీనివాస్, ప్రకాశ్ తదితరులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు అందించారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. రామ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావులపాటి మోజెస్, మన్నె దామోదర్‌రెడ్డి, నేతలు బబ్లూ, ఎం.వి.జనార్దన్, ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

శ్రమదాన్ కార్యక్రమంలో పాల్గొన్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హిమాయత్‌నగర్‌లో 'ఏక్ గంట శ్రమదాన్'

సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన 'ఏక్ గంట శ్రమదాన్' స్వచ్ఛా భారత్ కార్యక్రమం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి కార్యకర్తలు, నాయకులు ఎంతో ఉత్స హంగా పాల్గొని శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రధాని పిలుపు మేరకు నేడు దేశవ్యాప్తంగా శ్రమదాన్ కార్యక్రమం అమలు జరగడం గర్వకారణమన్నారు. పరి సరాల పరిశుభ్రత మనిషి మగ



చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

బిఆర్ఎస్‌లో చేరిన బేగంపేట సర్పంచ్

కంది, అక్టోబరు 1, ప్రభాతవార్త: మండలంలోని బేగంపేట గ్రామ సర్పంచ్ రాజేందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీని వీడి తన అనచరులతో (100 మందితో) కలిసి ఆదివారం కారెక్కారు. బిఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్, వార్డు సభ్యులు ప్రభుగౌడ్, రవినాయక్, కాంగ్రెస్‌నాయకులు రఘు, హరినాయక్, కిష్టయ్య, ప్రసాద్, మల్లేశం గౌడ్, ప్రకాష్, ప్రభాకర్, కిషన్, శ్రీనివాస్, సాయి కిరణ్ సంజీవ్ తదితరులను సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పార్టీ ఖండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో చేరినవారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20లక్షల మంజూరైనట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సిఎం కేసిఆర్, మంత్రి హరీష్‌రావులు పాలన సాగిస్తున్నారన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఈదులనాగులపల్లి వాసులు

కాంగ్రెస్‌లో చేరుతున్న ఈదులనాగులపల్లి బిఆర్ఎస్, బిజెపి నాయకులు

సంగారెడ్డి, అక్టోబరు 1, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన యువకులు (25 మంది) ఆదివారం పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన యువతకు కాట శ్రీనివాస్‌గౌడ్ పార్టీ ఖండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన చేస్తున్నాయని విమర్శించారు. రానున్న శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు, బిజెపికి తగు రీతిలో గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ సి.ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, గోపాల్, మల్లయ్య, శంకర్, దిలీప్, నితిన్, రోహిత్ పాల్గొన్నారు.

సంగారెడ్డిలో మిలాద్ ఉన్ నబీ..భారీ ర్యాలీ

సంగారెడ్డిలో ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు

సంగారెడ్డి మున్సిపాలిటి అక్టోబరు 1,ప్రభాతవార్త: మెహమ్మద్ ప్రవక్త మెహమ్మద్ సల్లేల్లాహు అలైవసల్లమ్‌గారి పుట్టిన రోజైన మిలాద్‌ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సంగారెడ్డి పట్టణానికి చెందిన ముస్లీమ్ మత పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీదుల గుండా సాగింది.సంగారెడ్డిలోని నాల్‌సాబ్‌గడ్డ నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధులలో కొనసాగింది.నాల్‌సాబ్‌గడ్డ నుండి ప్రారంభమై, కల్వకుంటా రోడ్డు,ఐటిఐ.బిఎస్ఎన్ఎల్ కార్యలయం బైపాస్‌రోడ్డు నుండి ఐబి నుండి పాతబస్టాండ్ వరకు సాగింది.ర్యాలీలో మస్లీమ్ మతపెడ్డలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు ఇచ్చారు. సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ రోడ్డు వద్ద ర్యాలీని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మేన్ చింతా ప్రభాకర్ ప్రారంభించారు.ర్యాలీ సందర్భంగా పట్టణం పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

హత్నూరలో...

ర్యాలీలో పాల్గొన్న ముస్లీమ్‌లు

హత్నూర అక్టోబరు 1,ప్రభాతవార్త: మెహమ్మద్ ప్రవక్త మెహమ్మద్ సల్లేల్లాహు అలైవసల్లమ్‌గారి పుట్టిన రోజైన మిలాద్‌ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని హత్నూర మండలంలో ఆదివారం భారీ ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రమైన హత్నూరతోపాటు మేజర్ గ్రామ పంచాయతీ దౌల్తాబాద్‌లో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆయా ర్యాలీలో ఆయా గ్రామాల మతపెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాలలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను, గ్రామముఖ్యులను శాలువాలతో సన్మానించారు.ఈసందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు.ర్యాలీ సందర్భంగా నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు ఇచ్చారు.

ఆశావర్కర్ల వినూత్న నిరసన

కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా వర్కర్లు

చౌటకూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త: న్యాయ మైన డిమాండ్ సాధన కోసం ఆశావర్కర్లు చౌటకూరులోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె ఆదివారానికి 7వ రోజుకు చేరుకుంది. ఆదివారం ఆశా వర్కర్లు తమ కండ్లకు నల్ల గుడ్డలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు.

సిద్దేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న నరోత్తం

సంగారెడ్డి, అక్టోబరు 1, ప్రభాతవార్త: ఝరాసంగం మండలం పొట్‌పల్లి గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం పార్టీ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో కొలువున్న స్వామి వారికి ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరోత్తంకు ఆశీర్వచనాలుచేసి తీర్థ ప్రసాదాలు అందచేసి శాలువా, పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, కేతకి ఆలయ కమిటి సభ్యులు నాగేష్ సజ్జనర్, సిద్దన్న పాటిల్, కేతకి ఆలయ మాజీ చైర్మన్ హనుమన్నపాటిల్, కుప్పా నగర్ మాజీఎంపిటిసి సభ్యులు, నాయకులు పండరినాథ్, ఎంపి శ్రీనివాస్, మాణిక్, రాములు, బాల్‌రాజ్, మహ్మద్ ఇసుబ్ తదితరులు పాల్గొన్నారు.

మామిడ్గిలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న సర్పంచ్

సదాశివపేటలో స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న పి.రాజు

మ్యాక్ సొసైటీ కాలనీలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

చౌటకూరులో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తపల్లిలో స్వచ్ భారత్ నిర్వహిస్తున్న దృశ్యం

తెల్లాపూర్‌లో పరిసరలాను పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

శ్రీనివాస్‌నగర్‌లో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న కార్పొరేటర్

సంగారెడ్డి ఎస్‌బిఐ బ్యాంకు వద్ద బిజెపి నాయకులు

సంగారెడ్డి జిల్లాలో స్వచ్ఛ తా హీ సేవ

సంగారెడ్డి, అక్టోబరు 1, ప్రభాతవార్త: స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలలో భాగంగా ఆదివారం న్యాల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. మల్గి, మెటల్‌కుంట,మామిడ్గి, చీకూర్తి తదితర గ్రామాల్లో 1 గంటపాటు చెత్తా చెదారాన్ని తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు మారుతి యాదవ్, మెటల్‌కుంట సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, వార్డుసభ్యులు విఠల్, సిద్దారెడ్డి, సిఏ నర్సారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అంబిక, రేషన్ డీలర్ భీమ్‌రావు యువ జన సంఘాల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, వార్డుసభ్యులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సదాశివపేట 12వ వార్డులో...

సంగారెడ్డి, అక్టోబరు 1, ప్రభాతవార్త: సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో ఆదివారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రోడ్లు, వార్డులోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నేత, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వార్డుఆఫీసర్ నర్సింలు, మెప్మా సిబ్బంది అనిత, శారద, రాధిక, సునిత, వర్కుల లక్ష్మి, సులోచన, మల్లమ్మ, పంతులు ఆహల్య, మాణిక్యం, ఫయాజ్, రియాజ్, అంజన్న, నీలి వెంకటేశం, ఫహీం, గౌస్, జగన్నాథం, ఎంపి నిసార్, పిఎంఆర్ యువసేన నాయకులు హరీష్, రాగం అనిల్ కుమార్, గుణాకర్, ఆనంద్, నల్ల సాయి, వెంకట్, సోమ శంకర్, పరమాదాసు, రామన్న పాల్గొన్నారు.

మ్యాక్ సొసైటీ కాలనీలో...

సంగారెడ్డి, అక్టోబరు 1, ప్రభాతవార్త: రామచంద్రాపురం, మండలం భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీ ఈఎస్ఐ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో ఆదివారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని బాబ్‌కట్, పారిశుధ్య కార్మికులతో పరిసరాలు పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సింధూ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాలనీలోని రోడ్లు, పరిసరాలను ఎప్పటికి అప్పుడు పరిశుభ్రంగా ఉండేలా రాంకీ సూపర్‌వైజర్ అనిల్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

చౌటకూరులో...

చౌటకూరు, అక్టోబరు 1,ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వీరమణి మొగులయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఐ యాదగిరి, డ్వాక్రా గ్రూపు సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్ ఆధ్వర్యంలో ఒక గంట సేపు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరణమి మొగులయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఆయా వార్డులలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి తదితర పరిశ్రుభ్రత కార్యక్రమాలు పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

కోడూర్‌లో...

పుల్కల్ మండలం కోడూర్‌లో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పరిసరాలను పరిశ్రుభం చేశారు. కార్యక్రమంలో కోడూర్ పంచాయతీ కార్యదర్శి సరిత, అంగన్‌వాడీ టీచర్‌లు శైలజ, సంధ్య, బిసి యువజన సంఘం మండల అధ్యక్షులు రవీందర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ బయప్ప, బిజెపి నాయకులు లక్ష్మణ్, సంగారెడ్డి, డ్వాక్రా గ్రూపుమహిళలు, నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 1,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెస్ఎస్ రత్నా ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని తారా కళాశాల(ఎ)లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కొత్త బస్టాండ్, పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాలు అదుపులో ఉంటాయని, ఆరోగ్యమే మహా భాగ్యం అన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్, కొత్తబస్టాండ్, బస్‌డిపో సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అమర్, పవన్, సౌమ్య, రాజేష్, సంతోష్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ మున్సిపాలిటీలో...

సంగారెడ్డి, అక్టోబరు 1, ప్రభాతవార్త: ఆదివారం ఏక్ తారీఖ్ ఏక్ గంట శ్రమదాన్ కార్యక్రమాన్ని(స్వచ్ఛతా హి సేవ)ను తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 17 వార్డులలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో కార్యక్రమంపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను వేరువేరు చేసి మున్సిపల్ వాహనాల్లోకి అందించాలని, ప్లాస్టిట్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా వార్డులలో చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కల తొలగింపు తదితర పరి శుభ్రత కార్యక్రమాన్ని వార్డు ప్రజల, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రమదానం చేశారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్, ఈదుల నాగులపల్లి పాఠశాలలో విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మున్సిపల్, మెప్మా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నగర్‌లో...

సంగారెడ్డి, అక్టోబరు 1, ప్రభాతవార్త: ఆదివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న ప్రైమరి హెల్త్ సెంటర్ పరిసరాల్లో, లింగంపల్లి బస్సుస్టాప్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛ హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కాలనీల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్,జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఎస్ఎఫ్ఎలు, సిబ్బంది, కాంకీ అధికారులు, సిబ్బంది పాల్గొని చెత్తాచెదారాన్ని తొలగించారు.

సంగారెడ్డి ఎస్‌బిఐ ప్రాంతంలో...

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 1, ప్రభాతవార్త: ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని ఎస్‌బిఐ పరిసరాల్లో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో ఉదయం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు బ్యాంక్ పరిసరాల్లో పరిశుభ్రత పనులు చేపట్టినట్లు రాములు పేర్కొన్నారు. సంగారెడ్డి అసెంబ్లి పరిధిలో ప్రతి బూత్‌లో బిజెపి శ్రేణులు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట నరసింహారెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి పుల్లంగారి సురేందర్, దోమల విజయకుమార్, ఏబివిపి శ్రీకాంత్, శివంగుళ నాగరాజ్, గురునాథ్, సూర్య నాయక్, మానసింగ్, వెంకన్న చారి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో...

పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త: పారిశుధ్య రహిత గ్రామాలుగా తీర్చదిద్దుకునేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని కొత్తపల్లిలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 1 గంట పాటు శ్రమదానం నిర్వహించారు. గ్రామంలోని చెత్తా చెదారాన్ని, పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, బూత్ అధ్యక్షులు బైండ్ల దుర్గయ్య, ఆర్ లింగం, యాదగిరి, బాలరాజు, గోపాల్, ప్రవీణ్, రమేష్, బైండ్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో...

రామచంద్రాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త: ఆదివారం రామచంద్రాపురంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. పరిసరాలను పరిసరాల పరిశుభ్రతతతో ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బసమ్మ, భారతినగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, నాయకులు మల్లేష్‌ముదిరాజ్,బూత్ కమిటి అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, ఐ సత్యనారాయణ, కామేశ్వరరావు, రాములు, భిక్షపతి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సదాశివపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 193-94 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో విద్యను అందుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, బోడగామ శ్రీశైలం, అశోక్‌కుమార్, రుక్మారెడ్డి, అంబటి సురేష్, రవీంద్రనాథ్‌లు పాల్గొనగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు ప్రతి బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటు చేసుకుంటే మనసుకు ఉల్లాసంతో పాటు సోదర, స్నేహ, బంధుత్వాలు పెరుగుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో 1993-94 పూర్వ విద్యార్థుల సమితి అధ్యక్షులు పోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్నం సురేష్, కోశాధికారి గారెలా విజయకుమార్, గౌరవ అధ్యక్షులు పట్నం వీరేశలింగం పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

జహీరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ క్రమ శిక్షణతో విద్యను అందుకుంటే భవిష్యత్తు బంగారు మయం కావడం తథ్యమని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ చంద్రవేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలో 10వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు 10వేల రూపాయల విలువ గల స్టడీ మెటీరియల్‌ను అందచేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 5వేల మంది విద్యార్థులు 10వ తరగతిలో విద్యను అందుకుంటున్నారన్నారు. 10 విద్యార్థులందరూ 10జిపిఏ సాధించేందుకు గాను 10వేల రూపాయల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను తమ బృంధం విద్యార్థుల ఇండ్లకు చేరుకుని పుస్తకాలను అందచేస్తామన్నారు. డిజిటల్ పద్ధతిలో ఎలా తరగుతులు వినాలో అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, పి రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, రామ్‌దాస్, నాయకులు, పార్టీ ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

చీపురు పట్టి ఊడ్చిన మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్1 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీక్.. ఏక్ గంట.. ఏక్ సాత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. అమీన్‌పూర్ బైపాస్ రోడ్డును మున్సిపల్ చైర్మన్ ప్రజలకు అవగాహన కల్పించేలా చీపురు పట్టి ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంటూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, ఆర్‌వో వెంకటరామయ్య, ఏఈ ప్రవీణ్, డీఈ వెంకటరమణ, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మ్యాకం మల్లేష్, చౌటకూరి మైపాల్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

చీపురు పట్టి రోడ్డును ఊడుసునతన్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

ఎవిఎన్ఎల్ రెండవ ఆవిర్భావ దినోత్సవం

కంది, అక్టోబరు 1, ప్రభాతవార్త: ఎవిఎన్ఎల్ యూనిట్ అయిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఎస్టేట్‌లోని శరత్ కమ్యూనిటీ హాల్లఓ ఆదివారం 2వ ఎవిఎన్ఎల్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఓఎఫ్‌యంకె ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏవిఎన్ఎల్ జండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా ఎంఎఫ్‌యంకెలో తయారు కాబడుతున్న బిఎంపి-2, డిఎంటి, అర్‌మౌరెడా అంబులెన్స్, సిఆర్ఎన్-91 మోడల్‌లను ప్రదర్శించారు. త సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందచేశారు.

కేశ్వర్‌లో ముమ్మరంగా అభివృద్ధి పనులు

నాగల్‌గిద్ద, అక్టోబరు 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని కేశ్వర్ గ్రామంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని సర్పంచ్ హన్మవ్వ పేర్కొన్నారు. ఈ సందరర్భంగా సర్పంచ్ హన్మవ్వ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి పనులతో దూసుకుపోతున్నాయన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని, నిర్మాణం పనులు పూర్తయితే ప్రజలకు సౌకర్యం కల్గుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింలు, ఆరిఫ్ పటేల్, క్లప్ప, నిలకంఠ్, గఫర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

కొల్చారం, అక్టోబర్ 1 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్ నాయక్ అన్నారు. ఆదివారం కొల్చారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రమేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం వైద్యులు రమేష్ మాట్లాడ